నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12



ములుగు జిల్లా కేంద్రంలో ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు (ఫైల్)




కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రం(ఫైల్)

# కారు జోరు..

## ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు
- 'మ్యానిఫెస్టో'ను స్వాగతిస్తూ మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్గాలు
- రేపు వర్ధన్నపేట, మానుకోటలో ప్రజా ఆశీర్వాద సభలు
- హాజరుకానున్న అధినేత కేసీఆర్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరుమీదున్నది. ప్రత్యర్థి పార్టీలు ఓ వైపు అభ్యర్థులు దొరకక, సీట్ల సర్దుబాటు చేయలేక ఆగమవుతుండగా బీఆర్ఎస్ మాత్రం ఉత్సాహంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే అధినేత కేసీఆర్ సహా మంత్రులు కేటీఆర్, హరీశ్ వంటి ముఖ్యనేతలు ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలను చుట్టేయడంతో ఊపుమీదున్న గులాబీ అభ్యర్థులు ప్రజా ఆశీర్వాదం కోసం ప్రతి ఇంటి తలుపు తడుతున్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వెళ్తూ ఓట్లు అభ్యర్థిస్తూ జనంతో మమేకమవుతున్నారు. ఇలా ఎక్కడికక్కడ ప్రచార ర్యాలీలు, ఆత్మీయ సమ్మేళనాలు, ఏకగ్రీవ తీర్మానాలు, చేరికలతో పాటు మ్యానిఫెస్టోకు సబ్బండ వర్గాల ఆదరణ లభిస్తుండడంతో ఊరూరా 'గులాబీ జోష్' కనిపిస్తున్నది. అలాగే శుక్రవారం వర్ధన్నపేట, మహబూబాబాద్ సెగ్మెంట్లలో ప్రజా ఆశీర్వాద సభలకు, ఆ తర్వాత మిగతా చోట్లకూ బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రానుండడంతో శ్రేణుల్లో మరింత ఊపు రానున్నది.

*- వరంగల్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- మధ్య పేజీలో




# ఇంకా ఆరు రోజులే..

## ఓటరు దరఖాస్తుకు ఈ నెలాఖరు వరకు గడువు

- ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుకు అవకాశం
- ఇప్పటికే తుది జాబితా విడుదల
- అయినా కొత్త ఓటరు నమోదుకు 31 వరకు చాన్స్
- ములుగు నియోజకవర్గంలో 220,886 మంది ఓటర్లు

2

నూతన ఓటరు దరఖాస్తుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెలాఖరు వరకు అవకాశం కల్పించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు తుది జాబితా ఇప్పటికే విడుదల చేయగా ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన కొత్త ఓటర్లకు ఓటు హక్కు కల్పించేందుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఫారం-6 ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకునే చాన్స్ ఇచ్చింది. కొత్త ఓటర్ల జాబితాను పాత జాబితాకు సప్లిమెంట్‌గా ప్రచురించనుంది. ఇంకా ఆరు రోజులు మాత్రమే గడువు ఉండగా అధికారులు ప్రత్యేక వాహనం ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

- ములుగు టౌన్, అక్టోబర్ 25

# సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి, చిత్రంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్

- సీఎం కేసీఆర్ నాకు పునర్జన్మ ప్రసాదించారు
- ములుగు జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- కొత్తగూడలో లంబాడీల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన మాజీ ఎంపీ సీతారాంనాయక్
- బీఆర్ఎస్‌లో చేరిన గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు

8

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

## ప్యాకేజీల కోసం పార్టీ మారిన వారితో నష్టమేమీ లేదు

- వారు ఆగిన రైలు ఎక్కారు
- పశ్చాత్తాప పడే రోజులు త్వరలోనే వస్తాయి
- ప్రజలకు ఐదేండ్లు సేవకుడిగా పనిచేస్తా
- చిరు వ్యాపారులకు షాపులు నిర్మిస్తా
- భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి 20, 22 వార్డుల నాయకులతో ఆత్మీయ సమ్మేళనం

8



బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి